



Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com






ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 634 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర బుధవారం 07 జనవరి 2026 పేజీలు : 4 వెల : అమూల్యం


# సద్విమర్శలను స్వాగతిస్తాం, కుట్రపూరిత పోస్టులను సహించబోం

**-మహిళలపై అసభ్య పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా -ఇతర దేశాల చట్టాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచన**

సోషల్ మీడియా వేదికగా కుట్రపూరితంగా విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై ఉక్కుపాదం మోపుతామని, అటువంటి వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. ప్రభుత్వ నిర్ణయాలపై వచ్చే సద్విమర్శలను మనస్ఫూర్తిగా స్వాగతిస్తామని, అయితే వాక్ స్వాతంత్ర్యం (ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్) పేరుతో వ్యవస్థీకృతంగా చేసే దుష్ప్రచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. అమరావతి సచివాలయంలో 'సోషల్ మీడియా జవాబుదారీతనం, పౌరుల రక్షణ' అనే అంశంపై ఏర్పాటైన మంత్రుల బృందం సమావేశంలో మంత్రి లోకేశ్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... "వ్యక్తిత్వ హననానికి పాల్పడటం, మహిళలను కించపరిచేలా అసభ్యకర పోస్టులు పెట్టడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత డీప్ ఫేక్ కంటెంట్‌ను అరికట్టాలి. మహిళలపై అవమానకరమైన పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి. ప్రజాభిప్రాయాన్ని అడ్డుకోవడం మా ఉద్దేశం కాదు. కానీ, కొందరు విదేశాల్లో ఉంటూ ఇక్కడి సామాజిక సామరస్యానికి భంగం కలిగించేలా పోస్టులు పెడుతున్నారు. వారిని గుర్తించి చర్యలు తీసుకునేందుకు వీలుగా బలమైన చట్టపరమైన వ్యవస్థను (లీగల్ ఫ్రేమ్‌వర్క్) రూపొందించాలి" అని అధికారులను ఆదేశించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి భార్యపై అనుచిత పోస్టులు పెట్టిన వ్యక్తి తమ పార్టీకి చెందిన వాడైనా జైలుకు పంపించామని ఈ సందర్భంగా లోకేశ్ గుర్తుచేశారు. సోషల్ మీడియా నియంత్రణ కోసం ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అమలవుతున్న చట్టాలను అధ్యయనం చేయాలని లోకేశ్ సూచించారు. ఆస్ట్రేలియా, యూరోపియన్ యూనియన్, యూకే వంటి దేశాల్లో స్వతంత్ర నియంత్రణ సంస్థలు పనిచేస్తూ భారీ జరిమానాలు విధిస్తున్నాయని ఆయన ప్రస్తావించారు. గతంలో న్యాయవ్యవస్థను లక్ష్యంగా చేసుకుని కూడా అసభ్య పోస్టులు పెట్టారని, ఇలాంటి ధోరణులకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ సమావేశంలో పాల్గొన్న హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. సైబర్ నేరాలకు సంబంధించి కేసుల నమోదు, చార్జిషీటు దాఖలులో




జాప్యం జరుగుతోందని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నెల రోజుల్లోగా చార్జిషీటు దాఖలు చేసేలా చర్యలు తీసుకోవాలని, విద్వేషపూరిత పోస్టులు పెట్టే వారి సోషల్ మీడియా ఖాతాలను తక్షణమే సస్పెండ్ చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రిటైర్డ్ న్యాయమూర్తులు, న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని పటిష్టమైన చట్టాన్ని రూపొందిస్తామని, రాష్ట్రస్థాయిలో సమన్వయ సెల్స్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథితో పాటు హోం, న్యాయ, ఐటీ, సమాచార శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సోమశేఖరుని నిఖార్సైన జీవితం...

- రాయల సీమ అక్షర పరిమళం
- చిత్రపరిశ్రమకు మణిహారం
- 16 రోజుల పండగే


4




# మెడికోవర్ దోపిడీపై సిఎంకు వర్మ పిర్యాదు

**- తక్షణమే చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశం**



పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, జనవరి 06 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మంగళవారం పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కాకినాడలోని మెడికోవర్ ఆసుపత్రిలలో ఎన్టీఆర్ వైద్య సేవలో జరుగుతున్న దోపిడి పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మాజీ ఎమ్మెల్యే వర్మ పిర్యాదు చేశారు. ఎన్టీఆర్ వైద్య సేవకి ప్రభుత్వం దగ్గర నిధులు తీసుకుంటూ... అదనంగా ఆసుపత్రి రోగుల వద్ద వసూలు చేస్తున్నారని తెలియజేశారు. ఈ విషయమై తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐఏఎస్ అధికారులతో దర్యాప్తు చేయించమని, దీనిపై ఒక నివేదిక తనకు సమర్పించాలని సిఎంఓ రవిచంద్రకి ఆదేశించారు




# 2026లోనూ పెట్టుబడుల ఫ్లో ఏపీ వైపే ఉండాలి:

2025లో సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, 2026లోనూ అదే ఉత్సాహంతో పనిచేసి ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా నిలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. టీమ్ వర్క్‌తో పనిచేయడం వల్లే గతేడాది ఉత్తమ ఫలితాలు సాధించామని, ఇదే జోరును రానున్న కాలంలోనూ కొనసాగించాలని మంత్రులకు, అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది కూడా పెట్టుబడుల ప్రవాహం మన రాష్ట్రం వైపే ఉండాలని అన్నారు. మంగళవారం నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన 14వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ. 19,391 కోట్ల విలువైన పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 11,753 మందికి కొత్తగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

సమావేశం ప్రారంభంలో మంత్రులు, అధికారులు ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "2025లో అందరం కలిసికట్టుగా పనిచేయడం వల్లే రాష్ట్రానికి తిరిగి బ్రాండ్ ఇమేజ్ వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో దెబ్బతిన్న ప్రతిష్టను పునరుద్ధరించి, గూగుల్, టాటా, జిందాల్, అదానీ, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలను రాష్ట్రానికి తీసుకురాగలిగాం. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి," అని స్పష్టం చేశారు.

**పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. "సూర్యలంక అత్యంత సురక్షతమైన బీచ్. దాని అభివృద్ధికి ఒక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి. 15 కిలోమీటర్ల మేర కాలుష్య రహిత బీచ్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేసి, రిసార్ట్స్‌కు బ్రాండింగ్ కల్పించాలి. మాల్దీవుల తరహాలో



సూళ్లూరుపేట సమీపంలోని చిన్న చిన్న ద్వీపాలను 'ఐల్యాండ్ టూరిజం'గా తీర్చిదిద్దాలి. పాపికొండలు-పోలవరం, కోనసీమ, పులికాట్, విశాఖ క్లస్టర్లను పర్యాటకంగా అభివృద్ధి చేయాలి. 2000 ఏళ్ల చరిత్ర ఉన్న తిమ్మమ్మ మర్రిమానుకు గూగుల్ మ్యాపింగ్ చేయించి ప్రపంచానికి పరిచయం చేయాలి. ఆవకాయ్, ఫ్లెమింగో, గండికోట వంటి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి" అని అధికారులకు సూచించారు.

**రైతులకు మేలు చేసే ఫుడ్ ప్రాసెసింగ్**

ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఏపీ ఛాంపియన్‌గా నిలవాలని సీఎం ఆకాంక్షించారు. "తిరుపతి ప్రాంతానికి మరిన్ని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు రావాలి. రైతులు పండించిన ఉద్యాన పంటలకు విలువ జోడింపు (వాల్యూ అడిషన్) జరిగితేనే వారికి గరిష్ట ప్రయోజనం దక్కుతుంది. భవిష్యత్తులో పెరగనున్న ఉద్యాన ఉత్పత్తులకు అనుగుణంగా ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహించాలి," అని వివరించారు. ఈ సందర్భంగా పాలసీల అమలులో ఎలాంటి మినహాయింపులు ఉండకూడదని, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని స్పష్టం చేశారు.

అనంతరం సీఎం చంద్రబాబు 'ఏపీ ఐటీ ఇన్ఫ్రా కనెక్ట్ల పోర్టల్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నారాయణ, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సైబర్ సురక్ష ఉ 2026 అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న లయన్ డా వి.సురేష్ కుమార్



హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, జనవరి 06 : డిజిటల్ భద్రత, సైబర్ నేరాల నివారణ మరియు ఆన్‌లైన్ సురక్షపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో స్కిల్ వేద (ఏ ప్రిక్స్ (గ్రూపు కంపెనీ) ఆధ్వర్యంలో నిర్వహించిన "సైబర్ సురక్షఉ 2026" సైబర్ అవగాహన కార్యక్రమంలో వి10 న్యూస్ సీఈఓ ఉ ఛైర్మన్, గ్లోబల్ ఫౌండేషన్ (ఫౌండర్ ఛైర్మన్ హైదరాబాద్) లయన్ డా వి.సురేష్ కుమార్ చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం 2026 జనవరి 3వ తేదీ సాయంత్రం 6.00 గంటల నుండి 8.30 గంటల వరకు నిర్వహించబడింది. సైబర్ సెక్యూరిటీ, సైబర్ క్రైమ్ నివారణ, డిజిటల్ సేఫ్టీతో పాటు సైబర్ చట్టాలపై ప్రాథమిక అవగాహన కల్పించేలా ఈ వర్క్ షాప్ రూపొందించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు లయన్ డా వి.సురేష్ కుమార్ సర్టిఫికేట్ ఆఫ్ పార్టిసిపేషన్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో ప్రతి పౌరుడు సైబర్ భద్రతపై అవగాహన




కలిగి ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. సమాజ హితం, ప్రజా అవగాహన కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే లయన్ డా వి.సురేష్ కుమార్ ఇటువంటి సైబర్ సురక్ష కార్యక్రమాల్లో పాల్గొని, నేర్చుకున్న అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రమీల్ అర్జున్ (స్పీకర్ ఉ ట్రైనర్), సందీప్ అవుటపల్లి (మెంటర్) తదితరులు మార్గనిర్దేశం చేశారు.

# సినీ రాజధాని విజయవాడ నడిబొడ్డున సూపర్ స్టార్ "కృష్ణ" విగ్రహావిష్కరణ



విజయవాడ, సింహగర్జన ప్రతినిధి, జనవరి 06 : విజయవాడ నగరంలో ఎంతో ప్రఖ్యాత ఉన్నా "లెనిన్ సెంటర్"లో 11వ తేదీన ఉ.10 గంటలకు ఆంధ్ర కౌబాయ్ నటశేఖరుడు కృష్ణ విగ్రహావిష్కరణ చేస్తున్నారు. ఘట్టమనేని హీరో "కృష్ణ" విగ్రహం ఆవిష్కరణ మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ హీరో ఘట్టమనేని "జయ కృష్ణ" హాజరై సినీ మహాత్ముడు హీరో సూపర్ స్టార్ కృష్ణ విగ్రహం ఆవిష్కరిస్తారు. అభిమాన హీరో "కృష్ణ" పై అభిమానంతో ఆంధ్రప్రదేశ్ సీనియర్ అభిమానులు, విగ్రహ కమిటీ సభ్యులు కె.సుధా స్వామి, జి.జితేంద్ర కుమార్, సీరం బుజ్జి కి ఈ సందర్భంగా వారికి ప్రత్యేక "అభినందనలు" తెలియజేస్తూ ప్రతి అభిమాని పాల్గొని విశ్వ మహానటుడు హీరో "కృష్ణ" నిలువెత్తు విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పిద్దామని అభిమానులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాతలు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, సి.అశ్వనీదత్ పాల్గొని ఆ సినీ మహనీయుడు హీరో కృష్ణన్నకు నివాళి అర్పించనున్నారు.

# ఘనంగా దద్దాల తనయుడు దద్దాల జ్ఞాన్ క్రిత్విక్ యాదవ్ జన్మదిన వేడుకలు

**- కనిగిరి పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ - 20 మంది చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ**

**- జ్ఞాన్ క్రిత్విక్ ను ఆశీర్వదించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు**

మార్కాపురం జిల్లా ప్రతినిధి, సింహగర్జన (ముత్యాల నరేష్ రెడ్డి) జనవరి 06 : కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తనయుడు దద్దాల జ్ఞాన్ క్రిత్విక్ యాదవ్ మూడవ జన్మదిన వేడుకలను స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి జ్ఞాన్ క్రిత్విక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో నిండునూరేళ్లు జీవించాలని ఆశీర్వదించారు. తన కుమారుడు దద్దాల జ్ఞాన్ క్రిత్విక్ యాదవ్ పుట్టినరోజు పురస్కరించుకొని నియోజకవర్గంలోని 20 మంది చిరువ్యాపారులకు ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తోపుడు బండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారాలు చిరంజీవి జ్ఞాన్ క్రిత్విక్ ను ఆశీర్వదించి, దద్దాల నారాయణ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపి, తమ ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో షేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరి రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, చింతగుంట్ల సాల్మన్ రాజు, సూరసాని మోహన్ రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, పులి శాంతి, తమ్మనేని సుజాత, అయిమల్ల నాగమణి, వాకమల్ల రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, డాక్టర్ షేక్ నాయబ్




రసూల్, ముల్లంగి శ్రీహరి రెడ్డి, పోలక సిద్ధారెడ్డి, రాచపూడి మాణిక్యరావు, గూడూరి అబ్రహం లింకన్, మూలే గోపాల్ రెడ్డి, షేక్ ఖాజామహిద్దీన్, షేక్ చాంద్ భాషా, షేక్ గయాజ్, పులి శ్రీనివాసుల రెడ్డి, చింతం శ్రీనివాసులు, సిరుప గోవర్ధన్ రెడ్డి, రామనబోయిన శ్రీనివాసులు, దాసరి మురళి, ఎలిక నారాయణ, కుప్పనబోయిన వెంకటరామయ్య, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, సిగ కృష్ణారావు, కాకర్ల వెంకటేశ్వర్లు, గూడూరి అనిల్ బాబు, మేకల మాల్యాద్రి, దద్దాల రాములు, అత్యాల ఇసాక్, ముద్దా బాబు, లోకిరెడ్డి అంకిరెడ్డి, కలికాయి నారాయణ, చింతగుంట్ల కిషోర్ బాబు, చిన్నయ్య,దేవర వెంకటేశ్వర్లు, దరిశి సుబ్రహ్మణ్యం, బచ్చు వెంగళరావు గుప్తా, పల్నాటి భాస్కర్ రెడ్డి, ఆవుల తిరుపతిరెడ్డి, తెల్లగడ్డ వెంకటరావు, దామిరెడ్డి నాగేందర్ రెడ్డి, మద్దిశెట్టి భారతి, షేక్ షకీల, వేముల రేష్మ, లక్ష్మ, అచ్చాల శ్రీనివాసుల రెడ్డి, కన్నెటి సుబ్బారెడ్డి, యాళ్ళ కృష్ణారెడ్డి, తమ్మనేని వెంకటరెడ్డి, షేక్ ఖాసిం వలీ, షేక్ నాగూర్ వలి, షేక్ కరీం భాష,



బత్తుల మాలి, చిల్లా వెంకటసాయి, పలుకూరి భాస్కర్, షేక్ షరీఫ్, వంకదారి రాజా, రేగుల బాలయ్య చౌదరి, శీలం సుదర్శన్, గుంటగాని భాస్కరరావు, శ్యామల సాంబిరెడ్డి, సంగటి మహేందర్ రెడ్డి, సాని కొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, తాతపూడి నాని, గజ్జల నాగిరెడ్డి, షేక్ కాలేషా, నల్లగంగుల శ్రీను, కొండ్రు నరసింహ, పరిమి వెంకటరావు చౌదరి, మిట్ట రమేష్ రెడ్డి, చిలకల నారాయణరెడ్డి, రంగయ్య, డబ్బుకొట్టు రవికుమార్, నాలి వెంకటేశ్వర్లు, నాలి వెంకట రమణయ్య, పెరికల వెంకటేశ్వర్లు, గాలి నాగేశ్వరరావు, రాచర్ల నరేష్, పాపన బోయిన నాగరాజు, చీమలదిన్నె శివ, కేతినేని నరసింహ, జొన్నలగడ్డ ప్రహల్లాద, ఫొండ్రి కొండారెడ్డి, ఏకుల వెంకటసుబ్బారెడ్డి, షేక్ నాగూర్ భాష, కాంచని లక్ష్మరెడ్డి, కాకర్ల మధు, మర్రి రాజు, రాచకొండ మహేంద్ర, మేకల వెంకటేశ్వర్ల తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జరిగిన స్వాతంత్ర్య సమర యోధులు ముదిగొండ జగ్గన్న శాస్త్రి జయంతి



తణుకు, సింహగర్జన ప్రతినిధి, జనవరి 06 : ఎంతో మంది స్వాతంత్ర్య సమర యోధుల త్యాగఫలమే నేటి మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్ర్యమని తణుకు మున్సిపల్ కమీషనర్ టి.రామ్ కుమార్ అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక స్వాతంత్ర్య సమర యోధుల పార్కు వద్ద ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ముదిగొండ జగ్గన్న శాస్త్రి జయంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత సాహితీ సామ్రాజ్యం అధ్యక్షుడు తాడినాడ భాస్కర రావు ఆహూతులకు స్వాగతం పలికారు. మున్సిపల్ కమీషనర్ టి.రామ్ కుమార్, వాకర్స్ క్లబ్ నాయకులు కోడూరి ఆంజనేయులు ముదిగొండ జగ్గన్న శాస్త్రి విగ్రహానికి పుష్పమాలలు అలంకరించారు. అనంతరం జగ్గన్న శాస్త్రికి జోహార్లు అర్పించారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ముదిగొండ జగ్గన్న శాస్త్రి 1930, 1932, 1942, 1943 సంవత్సరాలలో బ్రిటీషు వారిచే నాలుగు సార్లు అరెస్టు చేయబడి, రెండు సంవత్సరాల, తొమ్మిది నెలలా ఇరవై రోజులు జైలు శిక్ష అనుభవించారు. ఈ కార్యక్రమానికి ముందుగా ముదిగొండ జగ్గన్న శాస్త్రి విగ్రహాన్ని కోడూరి ఆంజనేయులు నీటితో శుభ్రం చేసి కార్యక్రమానికి సిద్ధం చేయగా, కోట రామ ప్రసాద్ వారికి సహకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ టి.రామ్ కుమార్ ను తణుకు సాహితీ సామ్రాజ్యం అధ్యక్షుడు తాడినాడ భాస్కర రావు దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆంగ్ల భాష అధ్యాపకులు, టీవీ మరియు సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కోట రామ ప్రసాద్, వాకర్స్ క్లబ్ నాయకులు కోడూరి ఆంజనేయులు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, సీనియర్ సిటిజన్ వెల్ఫర్ అసోసియేషన్ కోశాధికారి ఆర్.జి.భాస్కరరావు, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ ఆళ్ళ సుబ్రహ్మణ్యం, మానవత నాయకులు ఆలపాటి సుబ్బారావు, రోటరీ క్లబ్ నాయకులు అక్కిన కాశీ విశ్వనాథం, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కంభంపాటి కాశీపతి, టీవీ ఆర్టిస్ట్ జిలగం నాగబాబు, నూనె గోపాలకృష్ణ, పేరిచర్ల కృష్ణంరాజు ప్రభృతులు పాల్గొన్నారు.

# రిలయన్స్ సిబిజీ ప్లాంట్ పనుల పరిశీలించిన ఎమ్మెల్యే నరసింహారెడ్డి



మార్కాపురం జిల్లా ప్రతినిధి, సింహగర్జన (ముత్యాల నరేష్ రెడ్డి) జనవరి 06 : ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి దివాకరపల్లిలో నిర్మాణంలో ఉన్న రిలయన్స్ ప్లాంట్ పనులను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. రైతులకు భూమిని లీజుకు ఇస్తే ప్రతి ఎకరాకు రూ.30వేల వరకు ఆదాయం మరియు యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయాని తెలిపారు.

# సమయస్ఫూర్తితో పెను ప్రమాదాన్ని అడ్డుకున్న జీడిమెట్ల ట్రాఫిక్ మార్షల్స్

జీడిమెట్ల, సింహగర్జన ప్రతినిధి, జనవరి 06 : సూరారం జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లారెడ్డి హాస్పిటల్ ఎదురుగా శనివారం సాయంత్రం ఒక పెను ప్రమాదం తప్పింది. గండి మైసమ్మ నుంచి బాలానగర్ వైపు వెళ్తున్న ఒక ద్విచక్ర వాహనం నుండి అకస్మాత్తుగా మంటలు ఎగిసిపడటంతో ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.

సాయంత్రం వేళలో గండి మైసమ్మఉబాలానగర్ రహదారి ఎప్పుడూ తీవ్ర ట్రాఫిక్‌తో నిండిపోయి ఉంటుంది. అలాంటి సమయంలో ద్విచక్ర వాహనం నుండి మంటలు రావడంతో వాహనదారులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనను గమనించిన జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ మద్దూరి ప్రశాంత్, కట్టెబోయిన శివకుమార్ యాదవ్, కొమ్ము విక్రం వెంటనే అప్రమత్తమయ్యారు. సమయాన్ని వృథ చేయకుండా పక్కనే ఉన్న భారత్ పెట్రోల్ బంక్ నుంచి భద్రతా చర్యల కోసం ఉపయోగించే నైట్రోజన్ సిలిండర్ తీసుకువచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. వారి సమయస్ఫూర్తి వల్ల పెను ప్రమాదం తప్పింది. మంటలు పూర్తిగా ఆర్పివేయడంతో అక్కడున్న వాహనదారులంతా ఊపిరి పీల్చుకున్నారు. ట్రాఫిక్ మార్షల్స్ చేసిన ఈ



సాహసోపేతమైన చర్యకు స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ప్రమాద సమయంలో చూపిన ధైర్యం, బాధ్యతాభావం, మానవత్వం జీడిమెట్ల ట్రాఫిక్ మార్షల్స్ సేవలకు అద్దం పడుతోందని పలువురు ప్రశంసించారు.




# పామూరు ఎస్సై కట్టా అనూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బైరెడ్డి, దారపనేని

మార్కాపురం జిల్లా ప్రతినిధి, సింహగర్జన (ముత్యాల నరేష్ రెడ్డి) జనవరి 06 : కనిగిరి నియోజకవర్గం పామూరు మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కట్టా అనూక్ ను మంగళవారం కనిగిరి మాజీ ఏఎంసి ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బైరెడ్డి జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారివురు మాట్లాడుతూ పామూరు పట్టణంలో ప్రధానమైన సమస్య ట్రాఫిక్ సమస్య అని, ట్రాఫిక్ పై దృష్టి సాధించాలని ఎస్సై కట్టా అనూక్ ను కోరారు. మోపాడు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు మోరు బోయిన గిడ్డయ్య యాదవ్, నుచ్చు పొద ఫిషర్ మెన్ కమిటీ మాజీ అధ్యక్షుడు కౌలూరి ఖాజా రహంతుల్లా, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకుడు యరసింగు రాయుడు ఎస్సై కట్టా అనూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో ఉన్నారు

# టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ ను కలసిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్

తిరుపతి నవంబర్ 6 : తిరుపతికి విచ్చేసిన రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నుకసాని బాలాజీ ని మంగళవారం శ్రీ తాతయ్యగుంట ఆలయంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ్ రాయల్, శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఛైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించారు. అనంతరం టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ అమ్మవారి దర్శనానికి బయలుదేరు వెళ్లారు. టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ కలసిన వారిలో కార్పొరేటర్ అన్నా అనిత, తెలుగు యువత నేతలు రంజిత్ నాయుడు, హర్ష కూడా ఉన్నారు.



# అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా అప్పాజీ

అమలాపురం, సింహగర్జన ప్రతినిధి, జనవరి 06 : డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా చొల్లంగి అప్పాజీ నియమితులయ్యారు. ఆయన్ను ఆంధ్రప్రదేశ్ మీడియా పెడరేషన్ ఈ నియామకానికి సిఫార్స్ చేసింది. అప్పాజీ గత రెండున్నర దశాబ్దాలుగా జర్నలీజంలో పనిచేస్తున్నారు. దీర్ఘకాలం పాటు ఆయన పలు పత్రికలుతో పాటు ఎలక్ట్రానిక్ మీడియాలోని పలు ఛానెల్స్ లో రిపోర్టర్గా పనిచేశారు. గత రెండేళ్లుగా సివిఆర్, బి.ఆర్ై. న్యూస్ ఛానల్లో గోదావరి జిల్లాల రీజినల్ కోర్డినేటర్ గా పనిచేస్తున్నారు. అప్పాజీ నియామకంతో అక్రీడేషన్ల విషయంలో తమకు నాయ్యం జరుగుతుందని కోనసీమ జిల్లాకు చెందిన జర్నలిస్ట్ లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అప్పాజీ నియామకం పట్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి, నాయుకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, సుధీర్, శ్రీను తదితరులు అప్పాజీకి శు భాకాంక్షలు తెలిపారు.

- రాయల సీమ అక్షర పరిమళం
- చిత్రపరిశ్రమకు మణిహారం
- 16 రోజుల పండగే

# సోమశేఖరుని నిఖార్సైన జీవితం...



హైదరాబాద్, సింహగర్జన, జనవరి 06 : రతనాల సీమ రాయలసీమ పల్లె ప్రాంతమైన మంగళంపేట గడ్డపై శ్రీమతి రాధా రుక్మిణి, రమణయ్య దంపతుల అల్లారు, అల్లరి సంతానమే ప్రముఖ చిత్ర దర్శకులు అడవి సాయి కిరణ్ గారు మెచ్చిన ,మెప్పించిన మాటల రచయిత పొక్కళ్ల సోమశేఖర్. సింహగర్జన పత్రిక సోమవారం ప్రముఖ సంగీత దర్శకులు అనుప్రుబెన్స్ వారి స్టూడియోలో నిర్వహించిన ఇంటర్వ్యూలో వారి మాటల్లో ఇలా... మనిషన్న వాడు అనుకున్నది సాధించాలి అంటే మిత్రుని మాటల కన్నా శత్రువు మాటల ద్వారానే కసిగా మార్గాన్ని, గమ్యాన్ని నిర్దేశించుకోవచ్చని... ఎదుటి వ్యక్తి శక్తిని యుక్తిగా పసిగట్టి పనిపట్టి ఇసుక నుండి తైలం తీయగల మేధావి అయిన దర్శకులు అడవి సాయి కిరణ్ గారి చెంతకు తాను చేరడం వారి ఆదరణ తీయని అనుభూతిని నిత్యం పంచుతుందన్నారు.

తన కుటుంబ నేపథ్యన్ని, తన తండ్రి ప్రధాన ఉపాధ్యాయునిగా తనకు చిరు ప్రాయంలో నేర్పిన అక్షర మాలికలు, క్రమశిక్షణ, పల్లె జీవితాలను, సంతోషాలను కష్టాలను, ప్రస్తుత మనిషి మనుగడను ఏమర పాటుగా కూడా మరచి పోకుండా సామాజిక స్పృహతో అనుకున్నది సాధించాలనే తపనతో ముందుకు సాగే తత్వమున్న సోమశేఖర్ విద్య పై తనకున్న, తన మదిలో దాగిన సూచనను లఘు చిత్రంగా చిత్రీకరించి మనుషుల మట్టి బుర్రల పై నీటిని చల్లి, చిన్న బడులు ఒక్కటి చేసి పెద్ద బడుల్లో ఉపాధ్యాయులను అందరిని ఒకచోట చేర్చి విద్య నేర్పాలని ప్రభుత్వానికి విలువైన సందేశాని ఇచ్చిన ఘనులు.తాను గేమింగ్ మేథమెటీషియన్ గా పని చేస్తున్నా , తన భార్య ఐ టి ఉద్యోగి అయినా, సాఫీగా జీవితం సాగి పోతున్నా, ఇంకా ఏదో తెలియని అసంతృప్తి ఉండేదని, సాయి కిరణ్ గారి పరిచయం తరువాత నాలో దాగిన మరో కోణాన్ని వారు ఆవిష్కరించడం తెలియని అనుభూతిని పంచిందన్నారు. తొలి పరిచయం “16 రోజుల పండుగ” అవుతుందని, తనపై దర్శకులకు నమ్మకాన్ని పెంచుతుందని, నన్ను మాటల రచయితగా, నటునిగా మారుస్తుందని తాను ఊహించలేదని, మనిషి మనిషిలా బయట లోపల ఒకేలా బతకాలని నవ్వులు పంచుతూ, ఇంటర్వ్యూలో నవ్వులు పువ్వులు పూయించిన పొక్కళ్ల సోమశేఖర్ తెలుగు కళామతల్లి వడిలో మాటల మాంత్రికునిగా, నటునిగా ప్రముఖుల చెంతన చేరి చలన చిత్ర సీమలో విరాజిల్లాలని మనసారా కోరుకుందాం..

- బత్తుల ప్రకాష్ బాబు, సబ్ ఎడిటర్, సింహగర్జన

# న్యాయస్థానాన్ని అవమానించిన ఎస్సై లపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలను ఉదృతం చేస్తాం

**ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ రామరెడ్డి....**

పత్తికొండ

పత్తికొండ:న్యాయస్థానాన్ని అవమానించిన ఎస్ఐలపై రాష్ట్ర ప్రభుత్వం, డిజిపి చర్యలు తీసుకోకపోతే న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉదృతం చేస్తామని ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ రామిరెడ్డి, విజయవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ.కే భాష, కర్నూలు సీనియర్ అడ్వకేట్స్ నాగలక్ష్మ దేవి, ఓంకార్ లు హెచ్చరించారు. న్యాయస్థానాన్ని అవమానించిన ఎస్ఐలపై చర్యలు తీసుకోవాలని మంగళవారం పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మధుబాబు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి స్థానిక కోర్టు నుండి పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ మీదుగా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్, గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాల వేశారు. పత్తికొండ న్యాయవాదులు చేస్తున్న ర్యాలీకి ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ రామిరెడ్డి, విజయవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ.కే భాష, కర్నూల్ సీనియర్ న్యాయవాదులు నాగలక్ష్మ. దేవి. ఓంకార్, ఆదోని, ఎమ్మిగనూరు, డోన్ బార్ అసోసియేషన్ ల అధ్యక్షులు శ్రీరాములు, రసీదుల్లా, ఎల్ కృష్ణ ప్రసాద్, ఆలూరు బార అసోసియేషన్ సెక్రటరీ సాకీర్ లు మద్దతు తెలిపి మాట్లాడారు. కోర్టులో లొంగిపోయేందుకు వచ్చిన ముద్దాయి శివన్నను చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్, పత్తికొండ ఎస్సై విజయ్ కుమార్ లు కాలర్ పట్టుకుని లాళ్లడం అన్యాయం అన్నారు. కోర్టులో లొంగిపోయేందుకు వచ్చిన ముద్దాయి శివన్నను ఇలా లాక్కెళ్లడం అన్యాయమని అడ్డు చెప్పేందుకు వచ్చిన రవికుమార్ అనే అడ్వకేటుపై దురుసుగా ప్రవర్తించడం హేయమైన చర్య అన్నారు.

ఈ విషయంపై పత్తికొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదూలందరు రోడ్డెక్కి నిరసనలు, ర్యాలీలు చేపట్టారని పేర్కొన్నారు. న్యాయస్థానాన్ని అవమానించిన ఎస్ఐల పై చర్యలు తీసుకోవాలని చేపట్టిన ధర్నా కార్యక్రమాలకు కర్నూలు జిల్లాలోని బార్ అసోసియేషన్ లే కాక రాష్ట్రవ్యాప్తంగా అన్ని




బార్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో న్యాయవాదులందరూ నిరసనలు,ర్యాలీలు చేపట్టారని వివరించారు. ఈ ఘటనపై కర్నూలు ఎస్పీ మరియు డిఐజి, హోమ్ మంత్రి స్పందించకపోవడం అన్యాయమని తెలిపారు. న్యాయస్థానాన్ని అవమానించిన ఎస్సై లపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ సీనియర్ న్యాయవాదులు కారప్ప, ఎల్లారెడ్డి, గోపాల్ రెడ్డి, సురేష్ కుమార్, సత్యనారాయణ, పత్తికొండ, కర్నూలు, ఆదోని, డోను, ఎమ్మిగనూరు, ఆలూరు న్యాయవాదులు పాల్గొన్నారు.



# కొత్త శివాలయం రోడ్డు నందు పోలీసుల కార్డినల్ సెర్చ్ కార్యక్రమం...

**కావలి:**

కావలి పట్టణంలోని కావలి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న తుఫాన్ నగర్ మరియు కొత్త శివాలయం రోడ్డు నందు సోమవారం రాత్రి 8.30 గంటలకు కావలి డిఎస్పి శ్రీధర్ ఆధ్వర్యంలో కార్డినల్ సెర్చ్ కార్యక్రమంలో భాగంగా అనుమానితులైన వ్యక్తుల ఇళ్ల కి పోలీసులు వెళ్లి వివరాలు అడగడం జరిగింది.ఈ సెర్చ్ కార్యక్రమంలో 14 బైకులను రెండు ఆటో లను స్వాధీనం చేసుకున్నారు.పదిమంది అనుమానితులను విచారించారు. ఈ సందర్భంగా స్థానికంగా అక్కడున్న యువకులకు మహిళలకు నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిఎస్పి శ్రీధర్ మాట్లాడుతూ గంజాయి ఎవరైనా విక్రయిస్తున్న సరఫరా చేసిన ఎవరైనా అనుమానితులు కనిపిస్తే పోలీసులకు తెలపాలని అక్కడి వారికి తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీధర్ తో కలిసి ఒకటవ పట్టణ,రెండవ పట్టణ,రూరల్ సిఐలు,ఎస్ఐలు పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాయలసీమ బద్దవిరోధి జగన్ రెడ్డే!

శ్రీకాళహస్తి.

తను పుట్టి పెరిగిన, తన కుటుంబానికి రాజకీయంగా వెన్నుదన్నుగా నిలిచిన రాయలసీమ ప్రాంతానికి వీలైనంత వరకు ద్రోహానికి పాల్పడే సీమ బద్ద విరోధి జగన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు.

రాయలసీమలో 102 ప్రాజెక్టుల పనులను ప్రీ క్లోజర్ చేసిన జగన్.. తీరని ద్రోహం చేశాడని,రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి జగన్ తన ఐదేళ్ల పాలనలో కనీసం ప్రయత్నించలేదని ఆరోపించారు.

జగన్ అధికారంలోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా 198 సాగునీటి ప్రాజెక్టు పనులను ఏకపక్షంగా రద్దు చేశారని, వాటిలో సీమ ప్రాంతానికి చెందినవి 102 ఉన్నాయి. అలాగే అవగాహన, ఆలోచన లేకుండా అహంకారంతో సాగునీటి రంగాన్ని నాశనం చేసారు.రాయలసీమ పాలిట శనిలా దాపురించాడు జగన్.ఈ ప్రాంత నీటి అవసరాలను తీర్చే గుండెకాయ లాంటి హంద్రీనీవా ప్రాజెక్టుపై జగన్ ఐదేళ్ల పాలనలో ఖర్చు చేసింది సున్నా అని ఆరోపించారు.

రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులను శ్రీకారం చుట్టి పూర్తి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే.రాయలసీమలో ఏ ప్రాజెక్ట్ పేరు చెప్పినా గుర్తుకు వచ్చేది ఎన్టీఆర్,చంద్రబాబు అని కొనియాడారు.

సీఎం చంద్రబాబు 100 రోజుల్లో 738 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువలు వెడల్పు చేసి కుప్పం వరకూ నీరిచ్చారు.ఎన్డీయే కూటమి ప్రభుత్వం 18 నెలల పాలనలో ఈ ప్రాజెక్టు కోసం రూ. 3,890 కోట్లు ఖర్చు చేసిందని పేర్కొన్నారు.

శ్రీశైలం నుండి వరద జలాలను మళ్లించి సీమ జిల్లాల్లోని 6.025 లక్షల ఎకరాలకు సాగునీరు, 10 లక్షల మందికి తాగు నీరు ఇవ్వడం హంద్రీ - నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు లక్ష్యం.గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే హంద్రీ-నీవా పనులు 47% పూర్తయ్యాయి.జగన్ హయాంలో గంపెడు మట్టి కూడా పోయలేదు.కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలోనే రూ.2,226 కోట్లతో కాలువల్లో లైనింగ్ పనులు పూర్తిచేసి కుప్పానికి కృష్ణా జలాలను తీసుకెళ్ళారని తెలిపారు.

# అలేఖ్య.... ఆత్మగౌరవంలో రాజీ పడేది లేదని సత్తా చాటిన ఆర్యవైశ్య అతివ

కావలి,

ఆమె పేరు పోతుగంటి అలేఖ్య. నాలుగు దశాబ్దాల కాలం పాటు కావలి రాజకీయాలను తనదైన రీతిలో శాసించిన దివంగత గ్రంధి యానాదిశెట్టి ఏకైక రాజకీయ వారసురాలు.గత సార్వత్రిక ఎన్నికలకుముందు కావలిలో ఆర్యవైశ్యులంతా గంపగుత్తగా తెలుగుదేశంపార్టీకి ఓట్లు వేయడం అందరికీ తెలిసిందే. అందుకు ప్రతిఫలంగా ఆ సామాజిక వర్గానికి చెందిన యానాదిశెట్టి కుమార్తె అలేఖ్యకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటి నామినేటెడ్ హోదాను పార్టీ అధిష్టానం అప్పగించింది. అయితే ఆ హోదాలో ఉన్న ఆమెను మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇరుకున పెడుతుండతో ఆమె చాలా కరకుగానే రాజకీయంగా పావులు కదిపారు. తన ఆభిమాతాన్ని గౌరవించే పార్టీ పెద్దల దృష్టికి స్థానికంగా చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలపై ఏకరవు పెట్టారు. అలేఖ్య న్యాయమైన గోడు ఆలకించిన పార్టీ అగ్ర నాయకులు ఆమెకు భరోసాగా బాట వేశారు. సదరు మార్కెట్ కమిటీ కార్యదర్శిని సాగనంపారు. ఇప్పుడు అందరికీ అర్ధమైంది.... ఆర్యవైశ్యులనుకుంటే చేయలేనిది అంటూ ఏమీ ఉండదు అని..ఆ దిశగా ఈ సామాజిక వర్గానికి చెందిన ఓ మహిళ చాటిచెప్పడం ఎంతైనా ప్రశంసనీయమే

# వ్యక్తి కనిపించడం లేదని కడియం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు.

కడియం

కడియం మండలం, వేమగిరి గ్రామానికి చెందిన కోలా రామకృష్ణ (63) అనే వ్యక్తి కనిపించడం లేదని తమ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినట్లు కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు తెలిపారు. జనవరి 4, 2026 తేదీన ఇంటి నుండి బయటకు వెళ్లారని, ఇప్పటివరకు తిరిగి రాలేదని రామకృష్ణ అల్లుడు అల్లంపల్లి సత్యనారాయణ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. రామకృష్ణ బయటకు వెళ్లేటప్పుడు నలుపు రంగు ప్యాంటు, లేత పసుపు రంగు షర్ట్ మరియు తలకు నల్లరంగు మంకీ క్యాప్ పెట్టుకుని ఉన్నారని, గత కొన్ని రోజులుగా గ్యాస్ట్రో హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటున్నారని, ఎవరికైనా సమాచారం తెలిస్తే తమ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని కోరారు. దీనిపై కడియం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.





Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com